క్లుప్తంగా

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ అనూష

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలోని 3, 4వ వార్డుల్లో శనివారం జాతీయ ఉపాధి హామీ నిధుల్లో భాగంగా రూ. 25 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను సర్పంచ్ అనూష ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ లహరిరెడ్డి, ఉపసర్పంచ్ బాబు, వార్డు సభ్యులు మావురం రాజు, తాడెం తిరుపతి, తిరుమల గౌడ్, ఏసుమణి, మంజుల, గ్రామస్తులు లక్ష్మీనర్సింలు, కిష్టారెడ్డి, సుధాకర్, ఎల్లం, లక్ష్మణ్, రమేశ్, ఆశీర్వాదం, తదితరులు పాల్గొన్నారు.

పేటలో మోస్తరు వర్షం



రోడ్డుపై నిలిచిన నీరు

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలో శనివారం మోస్తరు వర్షపాతం నమోదైంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు వర్షం కురుస్తుండడంతో రహదారులన్నీ చిత్తడిగా మారాయి.

ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



మహిపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

మనోహరాబాద్(తూప్రాన్): రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరాం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల మహిపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలను టీఆర్‌ఎస్ శ్రేణులు మండలంలో ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు ఆయన పేరుపై కాళ్లకల్ బంగారమ్మ, మనోహరాబాద్ ముత్యాలమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని శుభం గార్డెన్‌లో నాయకులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, రాష్ట్ర ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు వెంకట్‌గౌడ్, చంద్రశేఖర్, జావీద్‌పాషా, గణేశ్‌గౌడ్, కోనాయపల్లి(పీటీ) ఉపసర్పంచ్ ధర్మేందర్, వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

కాలువ పరిశీలన




కబ్జాకు గురైన కాలువను పరిశీలిస్తున్న అధికారులు

సాక్షి ఎఫెక్ట్..

వెల్దుర్తి(తూప్రాన్): కుంట కాలువ కబ్జా అంటూ శనివారం 'సాక్షి' దినపత్రికలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. ఉప్పులింగాపూర్ గ్రామ శివారులో ఆక్రమణకు గురైన కాలువ స్థలాన్ని రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు. సుమారు 10 గుంటల మేర కాలువ స్థలం కబ్జాకు గురైనట్లు గుర్తించి వారం రోజుల్లో కాలువను యథావిధిగా పునరుద్ధరించాలని ఆక్రమణదారులకు సూచించినట్లు గిర్దావర్ జయభారత్‌రెడ్డి తెలిపారు. లేనిపక్షంలో కబ్జాదారులకు నోటీసులు అందజేసి రెవెన్యూ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ సిబ్బంది బాలు, మండల సర్వేయర్ యాదగిరిగౌడ్ ఉన్నారు.

చేయూత



ఆర్థిక సాయం అందజేస్తున్న జెడ్పీటీసీ

శివ్వంపేట(నర్సాపూర్): అనారోగ్యంతో మృతి చెందిన బాధిత కుటుంబాలకు జెడ్పీటీసీ శనివారం ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని సికింద్లాపూర్ గ్రామానికి చెందిన రామారం బాబు, పిల్లుట్ల గ్రామానికి చెందిన దాసరి బాలయ్య అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాలను పరామర్శించి, రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం, నిత్యావసర సరుకులు అందజేశారు.

చకచకా నిర్మాణ పనులు

60శాతం పనులు పూర్తయిన నర్సాపూర్ మున్సిపల్ భవనం



నిర్మాణంలో ఉన్న నర్సాపూర్ మున్సిపల్ భవనం

నర్సాపూర్: మున్సిపల్ అభివృద్ధికి కేంద్రం బిందువైన మున్సిపల్ కార్యాలయ పక్కా భవనం పనులు చకచకా సాగుతున్నాయి. రూ.కోటితో ప్రారంభించిన పనులు అదనపు నిధుల మంజూరుతో వేగం పుంజుకున్నాయి. నిరంతర పర్యవేక్షణతో గడువు నాటికి పనులు పూర్తి చేసేలా అధికారులు ముందుకు సాగుతున్నారు.

రూ.5కోట్లతో..

- నర్సాపూర్ మేజర్ గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మారిన తర్వాత కొత్త భవనం నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది.
- జూలై 20, 2021న సాధారణ నిధుల నుంచి కోటి రూపాయలు మంజూరు చేసింది.
- నిధులు ఉన్న వరకు పనులు పూర్తి మరిన్ని నిధుల కోసం ఈ ఏడాది ఫిబ్రవరిలో మున్సిపల్ కమిషనర్ ఉన్నతాధికారులకు ప్రతిపాదించారు.
- ఈ మేరకు రూ.4కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఏప్రిల్‌లో ఉత్తర్వులు ఇచ్చింది.
- పనులు వేగిరం చేసి నవంబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశాలిచ్చింది. ప్రస్తుతం రెండు అంతస్తుల స్లాబ్ పనులు పూర్తయ్యాయి.
- 60శాతం పనులు పూర్తయ్యాయని, గడువు నాటికి పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నారు.
- రూ.5కోట్లతో నిర్మిస్తున్న ఈ భవనంలో అన్ని వసతులను ఏర్పాటు చేస్తామని మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ తెలిపారు.



పనులను పరిశీలిస్తున్న కమిషనర్, అధికారులు

- మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరం, చైర్మన్, కమిషనర్ చాంబర్లు, ఆయా విభాగాల అధికారులు, సిబ్బందికి వేర్వేరుగా గదులు, ఇతర వసతులు ఉండేలా నిర్మాణం చేపడుతున్నారు.

గడువులోగా పూర్తి



నర్సాపూర్ మున్సిపాలిటీ కార్యాలయ భవన నిర్మాణ పనులు గడువు లోగా పూర్తి చేస్తాం. ఎప్పటి పనులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. త్వరలోనే భవనాన్ని అందుబాటులోకి తీసుకువస్తాం.

– వెంకట్‌గోపాల్, మున్సిపల్ కమిషనర్

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న పోడు రైతులు, నాయకులు

తూప్రాన్: సీఎం కేసీఆర్ చిత్రపటానికి మండలంలోని ఇస్లాంపూర్ తండాకు చెందిన గిరిజన పోడు రైతులు శనివారం పట్టణంలోని ప్రాథమిక సహకార సంఘం కార్యాలయం వద్ద సహకార సంఘం డైరెక్టర్ సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సంతోష్‌రెడ్డి మాట్లాడుతూ.. గిరిజనులు పోడు భూములను నమ్ముకొని జీవిస్తున్న వారికి సీఎం కేసీఆర్ పోడు భూములకు పట్టాలతో పాటు రైతు బంధు, రైతు బీమా అందజేయడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు సురేందర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, రాజు, లక్ష్మణ్, స్వామి, జయరాం, శంకర్, తులసీరాం, భాస్కర్, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిపై అవగాహన



మాట్లాడుతున్న ఐటీసీ ప్రతినిధులు

మనోహరాబాద్(తూప్రాన్): గ్రామాల మహిళలకు సీఎస్‌ఆర్ కింద చేయూతనివ్వడానికి ఐటీసీ పరిశ్రమ ప్రతినిధులు దరఖాస్తులను స్వీకరించారు. శనివారం మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో మహిళలతో ప్రతినిధులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీసీ ప్రతినిధులు మాట్లాడుతూ.. గ్రామంలో 18 ఏళ్ల నుంచి 59 ఏళ్ల వయస్సు గల మహిళలకు ఉపాధి కల్పించడానికి ఒక్కొక్కరికి రూ. 20 వేల వరకు ఆర్థిక సాయం చేయడానికి అర్హులైన వారి కోసం దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. వారికి పనిముట్లు, కుట్టు మిషన్, తదితర స్వీయ ఉపాధి అవకాశాలను కల్పించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రతినిధులు సందీప్, సురేశ్, ఉప సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలు వీడాలి'



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

మనోహరాబాద్(తూప్రాన్): కాంగ్రెస్‌లో గ్రూప్ రాజకీయాలు విడి, కలిసికట్టుగా ప్రభుత్వంతో పోరాడాలని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం మండలంలోని కాళ్లకల్‌లో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. గజ్వేల్ నియోజకవర్గంలో రెండు గ్రూపులుగా రాజకీయాలు నడుస్తున్నాయని, వాటిని అదిష్టానం చొరవ తీసుకొని గ్రూపులను ఏకతాటికి తేవాలన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు పార్టీ కోసం నిరంతరం పాటుపడుతున్నారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేశం గుప్తా, దాచారం నాగరాజు, అశోక్, అన్వర్, నాగరాజుగౌడ్, వార్డు సభ్యులు నాగరాజుయాదవ్, దండురమేశ్, ఐలేశ్‌యాదవ్, గానుగు రాజు తదితరులున్నారు.

ఈత మొక్కలు సంరక్షించాలి



ఈత మొక్కలు నాటుతున్న ఎక్సైజ్ అధికారులు

చిన్నశంకరంపేట(మెదక్): ఆరోగ్యకరమైన కల్లు కోసం ఈత మొక్కలను సంరక్షించాలని రామాయంపేట ఎక్సైజ్ ఎస్‌ఐ సిద్దార్థ కోరారు. శనివారం మండలంలోని అంబాజీపేట గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈత మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం హరితహారంలో గీత కార్మికుల సంరక్షణ కోసం, ప్రజలకు సురక్షితమైన ఆరోగ్యకరమైన కల్లును అందించేందుకు ఈత మొక్కలు కూడా నాటుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సస్పెండ్ సరికాదు



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

వెల్దుర్తి(తూప్రాన్): మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, రాష్ట్ర నాయకుడు మల్లేశంలను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం దారుణమని వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, మండల సీనియర్ నాయకుడు సంబూాద్రిగుప్తా అన్నారు. కష్టకాలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారిని పార్టీ నుంచి తొలగించడం దారుణమన్నారు. ఎంపీ ఎన్నికల సమయంలో ఓటమి చెందాక పార్టీని, నర్సాపూర్ నియోజకవర్గ కార్యకర్తలను పట్టించుకోని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గాలి అనిల్ కుమార్ నూతన మండల అధ్యక్షుడి నియామకంతో సొంత పార్టీ నాయకుల మధ్యే చిచ్చుపెట్టారని ఆరోపించారు. కష్టకాలంలో పార్టీకి సేవలందించిన రాజిరెడ్డి లేదా స్థానికులకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని అధిష్టానానికి కోరుతామన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ కిష్టాగౌడ్, వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

స్టాంప్ వేసిన గుడ్లు పంపిణీ



కొడిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో స్టాంప్ వేసి ఉన్న కోడిగుడ్లు

కౌడిపల్లి(నర్సాపూర్): ప్రభుత్వం మహిళలు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించేందుకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న కోడిగుడ్లకు ముద్రణతో పంపిణీ చేస్తోంది. శనివారం కౌడిపల్లిలో ఐసీడీఎస్ అధికారులు స్టాంప్ వేసిన కోడిగుడ్లను పంపిణీ చేశారు. కోడిగుడ్లు దుర్వినియోగం కాకుండా ఉండేందుకు 'తెలంగాణ ప్రభుత్వం అంగన్‌వాడీ గుడ్లు' పేరుతో దీనిని సరఫరా చేస్తోందని ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ శశికళ తెలిపారు.

సన్మానం

శివ్వంపేట(నర్సాపూర్)/టేక్మాల్(మెదక్): రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన మఠం భిక్షపతిని శనివారం శివ్వంపేట, టేక్మాల్ మండలంలోని ప్రజా ప్రతినిధులు, పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎంపీపీ ఫోరం అధ్యక్షుడు కల్లూరి హరికృష్ణ ఆధ్వర్యంలో పలువురు నేతలు సంగారెడ్డిలోని ఆయన నివాసంలో మఠం భిక్షపతిని కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో హత్నూర ఎంపీపీ నర్సింలు, బీఆర్‌ఎస్ బీసీ నేత బండారి గంగాధర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు సంజీవచారి, ఆంజనేయులు, కిషోర్ , మెదక్ జిల్లా కో-ఆప్షన్ సభ్యులు యూసుఫ్, మండల బీఆర్‌ఎస్ నాయకులు, పీఏసీఎస్ డైరెక్టర్ పులిసత్యం, నాయకులు శ్రీధరచారి, మొగుల్‌రెడ్డి, యాదయ్య, రవిబాబు, విష్ణు,శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు, దుర్గేష్, సమీర్, భూమయ్య, నర్సింలు, మాణిక్యం తదితరులు ఉన్నారు. ఉన్నారు.



చైర్మన్‌ని సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

సంక్షిప్త వార్తలు

◆ **పోడు పట్టాల పంపిణీ**

తూప్రాన్: మండలంలోని మల్కాపూర్ ఆదర్శ గ్రామానికి చెందిన కరంటోడు చందర్‌కు 4.20 ఎకరాల పోడుభూమి పట్టాను ఆర్డీఓ జయచంద్రారెడ్డి శనివారం అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ జ్ఞాన జ్యోతి, ఉప సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): మాసాయిపేట మండలం ఉమ్మడి చెట్లతిమ్మాయిపల్లి గ్రామ పంచాయతీలోని 46 మంది గిరిజనులకు పోడు పట్టాలు అందుకున్నట్లు సర్పంచ్ మోహన్‌రాథోడ్ తెలిపారు. శనివారం నర్సాపూర్‌లో మంత్రి హరీశ్‌రావు గ్రామ పంచాయతీ పరిధిలోని 46 మంది గిరిజనులకు పోడు పట్టాలు అందజేశారని అన్నారు. ఆర్డీఓ జయచంద్రారెడ్డి, మాసాయిపేట తహసీల్దార్ మాలతి, నడిమితండా సర్పంచ్ స్వాతిశ్రీనివాస్, ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని చండి, పాంబండ, అల్లీపూర్, లింగోజిగూడ గ్రామ పరిధిలో పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతులు శనివారం పట్టాలు పొందేందుకు నర్సాపూర్ కు ర్యాలీగా వెళ్లారు.

◆ **అంగన్‌వాడీ కేంద్రంలో వైద్యపరీక్షలు**

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని మహ్మద్‌నగర్ గేట్ తండా అంగన్‌వాడీ కేంద్రంలో వైద్య సిబ్బంది శనివారం గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఏఎన్‌ఎం రాజమణి, మజీదాబేగం తండాల్లోని అంగన్‌వాడీ కేంద్రంలో వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. అవసరం ఉన్నవారికి రోగనిరోధ టీకాలు ఇచ్చారు. మహిళలో రక్తహీనతను నివారించేందుకు ఆకుకూరలు, పాలు, కోడిగుడ్డు ఆహారంలో అధికంగా తీసుకోవాలని చెప్పారు.



వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం



నర్సాపూర్: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



టేక్మాల్‌లో..

నర్సాపూర్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతిని పురస్కరించుకొని శనివారం కాంగ్రెస్ నాయకులు ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. పట్టణంలోని పిల్లల పార్కులో ఉన్న వైఎస్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ పీసీసీ డెలిగేట్ ఆంజనేయులుగౌడ్, ఇతర నాయకులు రిజ్వాన్, సురేశ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

టేక్మాల్(మెదక్): మండల కేంద్రం టేక్మాల్ గాంధీభవన్‌లో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రమేశ్ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ... వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో పదిలంగా ఉన్నాయన్నారు. ప్రజాసంక్షేమానికి ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు మజహర్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సంగమేశ్వర్‌గౌడ్, దనూర సర్పంచ్ గౌతంరాజ్, పార్టీ టేక్మాల్ పట్టణాధ్యక్షుడు కిషోర్, నాయకులు సాగర్, శివమల్లయ్య, అనిల్, కాంతం, అశోక్, శేషు, సంగమేశ్వర్,శివాగౌడ్ పాల్గొన్నారు.

11న విద్యా సంస్థల బంద్‌కు పిలుపు

మెదక్ మున్సిపాలిటీ: విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 11న విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి దినకర్ పేర్కొన్నారు. శనివారం మెదక్‌లో దినకర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. దీంతో ఎంతో నిరుపేద విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రాథమిక దశలోనే చదువులకు దూరం అవుతున్నారని, ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయాలని, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రణ చట్టం చేయాలన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న బంద్‌కు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు సహకరించాలన్నారు.

డీసీసీ అధ్యక్షుడికి ఆహ్వానం



యూత్ సభ్యులతో కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

రామాయంపేట(మెదక్): ఈనెల 16 నుంచి రామాయంపేటలో జరుగనున్న మహాంకాళీ ఉత్సవాలకు హాజరు కావాలని సాగర్ యూత్ సభ్యులు శనివారం డీసీసీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డికి ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ మేరకు రామాయంపేట వచ్చిన తిరుపతిరెడ్డిని వారు కలిశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): మండలంలోని కాట్రియాల, అక్కన్నపేట గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన ఎల్లవ్వ, రాగి బుచ్చి రాములు కుటుంబాలను శనివారం డీసీసీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయనవెంట రామాయంపేట, చిన్నశంకరంపేట మండలాల పార్టీ అధ్యక్షులు శ్యాంరెడ్డి, రమణ, పట్టణాధ్యక్షుడు యాదగిరి, మున్సిపల్ కౌన్సిలర్ అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటానని డీసీసీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని ధరిపల్లిలో కాంగ్రెస్ కార్యకర్త నర్సింలు మృతి చెందగా అంత్యక్రియలకు హాజరై కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పోతరాజ్ రమణ, ఎంపీటీసీ అంజాగౌడ్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఉదయ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్‌గౌడ్ ఉన్నారు.

కోతకు గురై.. ప్రమాదకరంగా మారి



బహిరన్‌దిబ్బ శివారులో బీటీ రోడ్డు పక్కన కోతకు గురైన మట్టి



అల్లాదుర్గం(మెదక్): మండలంలోని ముస్లాపూర్ గ్రామం నుంచి బహిరన్ దిబ్బ వరకు ఆరు కిలో మీటర్ల మేర నిర్మించిన బీటీ రోడ్డు పక్కన మట్టి కోతకు గురై ప్రమాదకరంగా మారింది. రూ.3.44కోట్లతో చేపట్టిన రోడ్డు పనులు ఇటీవల పూర్తయ్యాయి. రోడ్డు నిర్మాణ సమయంలో సపోర్ట్‌గా ఉండే మట్టిని సరిగా పోయకపోవడంతో వర్షానికే కొట్టుకుపోయి రోడ్డు కోతకు గురైంది. రాత్రివేళ ఈ రోడ్డున వెళ్లే భారీ వాహనాలు రోడ్డు దిగితే ప్రమాదం తప్పదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పీఆర్ డీఈఈ శ్రీనివాస్‌ను వివరణ కోరగా.. వర్షాలతో రోడ్డు పక్కన మట్టి కోతకు గురైందని, వర్షాలు తగ్గగానే మరమ్మతు చేయిస్తామని తెలిపారు.

కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె



నర్సాపూర్: సమ్మెలో పంచాయతీ కార్మికులు



శివ్వంపేటలో..

నర్సాపూర్: సమస్యలను పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి మూడవ రోజుకు చేరింది. మండలంలోని పలు పంచాయతీలకు చెందిన కార్మికులు చేపట్టిన సమ్మెలో మండల పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షుడు మహేశ్, కార్మికులు నర్సింలు, లక్ష్మణ్, సత్తయ్య, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల చేపట్టిన సమ్మెలో కార్మికులు న్నారు.

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల చేపట్టిన సమ్మెలో మండల కార్మికుల అధ్యక్షుడు మల్లేశం తదితరులు ఉన్నారు.

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల చేపట్టిన సమ్మెలో పరిశుధ్య కార్మికులు ప్రవీణ్, మల్లేశం, రాములు, రవి, కిషన్, శ్యామల, తిరుమల్, రాజవ్వ, ఏసు, ఇందిరా, నరసవ్వ, రాజవ్వ, కరోబార్ కొండల్ రెడ్డి, రమేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల చేపట్టిన సమ్మెలో సంజీవులు, మాణయ్య తదితరులు పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల చేపట్టిన సమ్మెలో సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ, జీపీ కార్మికుల సంఘం మండలాధ్యక్షుడు ఎల్లం, నాగభూషణం, రెడ్డి, రాజు పద్మారావ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల చేపట్టిన సమ్మెలో కార్మికుల సంఘం మండలాధ్యక్షుడు రాములు, పంచాయతీ కార్మికులు తదితరులున్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
కె. లక్ష్మణ్
9502735264